


కామ్రేడ్ దొడ్డ పద్మ ఆశయాలను సాధించాలి: కూనంనేని



ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 31 జులై , 2025 | పేజీలు : 06


# పదేళ్లలో బిఆర్ఎస్ రేషన్‌కార్డులు ఇవ్వలే




### రేషన్ కార్డు పేదల ఆత్మగౌరవానికి ప్రతీక...

### ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**ప్రజాపక్షం/డిండి:** ప్రభుత్వం నూతనంగా అర్హత కలిగిన ప్రతి పేదవానికి నియోజకవర్గంలో 11 వేల రేషన్ కార్డులు, డిండి మండలంలో 1800 రేషన్ కార్డులను ఇవ్వడం శుభ పరిణామమని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏ ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వలేదని, సన్న బియ్యం తో తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు రేషన్ బియ్యం అందిస్తున్నది. రైతులకు పండించిన పంట సన్నాలకు 500 బోనస్ ఇచ్చి, రైతు నుండి కొనుగోలు చేసిన పంటను బియ్యంగా మార్చి అందిస్తున్నాం అని గతంలో ఏ ప్రభుత్వం సన్నబియ్యం ఇవ్వలేదని, అర్హత కలిగిన నిరుపేదలు ఎవరున్నా ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తాం. నియోజకవర్గంలో 20వేల ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వనున్నాం అని ఎంఎల్ఏ తెలిపారు. ఈకార్యక్రమంలో డిటిడబ్ల్యువో శత్రునాయక్, ఆర్డీవో రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుచ్చిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నాగార్జున్‌రెడ్డి, ఎంపిడివో వెంకన్న, తహశీల్దార్ శ్రీనివాస్‌గౌడ్, సిపిఐ, కాంగ్రెస్ నాయకులు భాస్కర్‌రెడ్డి, మైనోద్దీన్, కనకాచారి, రాంకిరణ్, శ్రీను, లక్ష్మి, విజేందర్‌రెడ్డి, కబీర్, లక్‌పతి, కాశన్న, వెంకటేష్, సలయ్య పాల్గొన్నారు.

### దేవరకొండలో రేషన్ కార్డుల పంపిణీ

**ప్రజాపక్షం/దేవరకొండ:** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఆహార భద్రత కార్డులను బుధవారం సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కొత్తగా 5,60,000 కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని అన్నారు. 26 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులలో చేర్చడంతో పాటు దేశంలో ఎక్కడ లేని విధంగా రేషన్ పై సన్న బియ్యం ఇస్తున్నాం అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, తహశీల్దార్ మధుసూధన్‌రెడ్డి, ఎంపిడివో డానియల్, సిరాజ్‌ఖాన్, రుక్మారెడ్డి, రాంసింగ్, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# ఫేస్ రికగ్నైజేషన్‌తో తిప్పలు

**ప్రజాపక్షం/చండూరు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ చేయూత పెన్షన్ పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా ఉండే విధంగా అవినీతికి చోటు లేకుండా చేయుత పెన్షన్ పొందే లబ్ధిదారులందరికి నూతనంగా ఫేస్ రికగ్నైజేషన్ సిస్టంను తీసుకొచ్చింది. పెన్షన్ల పంపిణీలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రధానంగా ఈ ఫేస్‌రికగ్నైజేషన్ సిస్టంను తీసుకొచ్చింది. జూలై 29 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఫేస్ రికగ్నైజేషన్ తో పింఛన్ల పంపిణీ జరుగుతుంది. ఈ పద్ధతితో ముఖ్యంగా వృద్ధుల ముఖాన్ని స్కాన్ చేయడంలో తిప్పలు తప్పడం లేదు. వృద్ధుల ముఖాలు స్కాన్‌కు అనుకూలంగా లేకపోవడం , ఎంత వెలుతురు ఉన్న ఫేస్ స్కాన్ చేయుటకు అనుకూలంగా ఉండటం లేదని అధికారులు చెప్తున్నారు. బుధవారం చండూరు మండలంలోని అన్ని గ్రామాలలో ఫేస్ రికగ్నైజేషన్ పద్ధతితో చేయుత పెన్షన్‌లకు లబ్ధిదారులకు అందజేస్తున్నారు. మండలంలోని దోనిపాముల గ్రామంలో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎంపిడిఓ బి. యాదగిరి పాల్గొని ఫేస్ రికగ్నైజేషన్ తో పింఛన్లు అందజేశారు. ఫేస్ స్కాన్ కానిపక్షంలో రెండో ఆప్షన్‌గా వేలిముద్రను ఉపయోగించి పెన్షన్ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ మాధవరెడ్డి, పోస్ట్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.





## ఆక్యుపెన్సీ రేట్‌ను పెంచాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో కిలోమీటర్ రాబడి, ఆక్యుపెన్సీ రేట్‌ను పెంచాలని నల్లగొండ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కె.జానారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ ఆర్టీసీ డిపో గేట్ మీటింగ్ నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. శ్రావణమాసం సందర్భంగా ముందున్న మహా ఛాలెంజ్‌పై ఆయన సూచనలు చేశారు. శ్రావణమాసం ట్రాఫిక్‌ను సమర్ధవంతంగా నిర్వహించేందుకు ముందుగానే సన్నాహాలు చేసుకోవాలన్నారు. చార్జీలు చెల్లించే ప్రయాణీకుల సంఖ్యను మెరుగుపరచడం చాలా అవసరమన్నారు. ప్రతిష్టను కాపాడుకునే విధంగా ప్రయాణీకుల నుంచి వచ్చే ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. కండక్టర్లు, డ్రైవర్ల ప్రవర్తన ప్రయాణీకుల పట్ల మర్యాదగా ఉండాలన్నారు. టూరిజం ప్యాకేజీ గురించి ఎక్కువగా ప్రజలకు వెళ్లే విధంగా ప్రచారం చేయాలని సూచించారు. సూచనలు అన్ని పాటించి డిపో కిలోమీటర్‌కు ఆదాయం ఆక్యుపెన్సీ రేట్‌ను పెంచేందుకు కృషి చేయాలన్నారు.

## ద్విచక్ర వాహనం డిక్కీ నుండి నగదు చోరీ

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో గల జేబి కాలనీలోని నాగార్జున గ్రామర్ హైస్కూల్‌లో ఓ వ్యక్తి ద్విచక్ర వాహన డిక్కి నుండి నగదు చోరీ జరిగిన ఘటన బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండకు చెందిన ముదిగొండ రాము తన ద్విచక్ర వాహనంపై కొండమల్లేపల్లిలోని నాగార్జున హైస్కూల్లో ఉన్న తన మిత్రుడిని కలవడానికి వచ్చి, పాఠశాల లోపల తన ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేసి, మిత్రునితో మాట్లాడడానికి లోపలికి వెళ్ళగా అదే సమయంలో గుర్తు తెలియని ఒక వ్యక్తి పాఠశాల లోపలికి వచ్చి వాహనం డిక్కీలో ఉన్న 1,93,000 రూపాయలను దొంగిలించి తీసుకువెళ్ళాడని తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అజ్మీర రమేష్ తెలిపారు.

## అధికారుల చొరవతో ముగిసిన అంత్యక్రియలు

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** మూడు రోజుల నుంచి నలుగుతున్న వ్యవహారంలో యువకుడి మృతదేహానికి అంత్యక్రియలను అధికారుల చొరవతో పెద్ద మనుషుల ఒప్పందంతో బుధవారం నిర్వహించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి మండలం వడపర్తి గ్రామానికి చెందిన తోటకూరి భాను యాదవ్ ఈనెల 22న తోటకూరి మల్లేష్ గొడ్డలితో నరకడంతో చావుబతుకుల మధ్య సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతిచెందారు. మృతుని శవాన్ని కుటుంబ సభ్యులు వడపర్తి గ్రామానికి తీసుకొచ్చి అనవసరంగా పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని గొడ్డలితో నరికి చంపారని అందులో తోటకూరి మల్లేష్ తోపాటు అతని పెద్ద అన్న తోటకూరి బాలయ్యకు సంబంధాలు ఉన్నాయని వెంటనే ఆయనను కూడా అరెస్టు చేసి మృతుని కుటుంబానికి న్యాయం జరిగే వరకు అంత్యక్రియలు జరిపేది లేదని పోలీసులతో గొడవపడడంతో అంత్యక్రియలు నిలిచిన విషయం విదితమే. మంగళవారం ఊరంతా భువనగిరి గజ్వేల్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేయడంతో పాటు అన్ని పత్రికల్లో వార్త ప్రచురితం కావడంతో జిల్లా యంత్రాంగం ఈ అంశంపై సీరియస్గా స్పందించింది. భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు, రూరల్ ఎస్ఐ అనిల్ కుమార్ తమ సిబ్బందిని పురమాయించారు. గ్రామ పెద్దలతో మాట్లాడటంతో వారు బాను యాదవ్ కుటుంబ సభ్యులతో మాట్లాడారు. బుధవారం అంత్యక్రియలు జరిగేలా చూశారు. భూ తగాదాలే ప్రధాన కారణంగా ఈ రాద్ధాంతం జరగడం చర్చనీయాంశమైంది.

## సాగర్ ఎడమకాల్వలో వ్యక్తి గల్లంతు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నాగార్జునసాగర్ ఎడమకాల్వలో వ్యక్తి గల్లంతైన సంఘటన మండలంలోని తక్కెళ్ల పాడు గ్రామ సమీపంలో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన చౌగాని శంకర్ (38)తోపాటు మరో ఇద్ద రు గ్రామ సమీపంలోని నాగార్జునసాగర్ ఎడమకాల్వలో ఈతకు వెళ్లారు. ఈత కోసం కాల్వలో దిగ గా శంకర్ ప్రమాదవశాత్తు కాల్వలో నీటి ప్రవాహానికి కొట్టుకుపోతుండగా స్థానికులు కాపాడే ప్రయ త్నం చేశారు. అయినప్పటికీ నీటిలో మునిగిపో యి గల్లంతైనట్లు తెలిపారు. కాల్వలో గల్లంతైన శంకర్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## రాంరెడ్డి ఆశయాలను సాధించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సీపీఎం సీనియర్ నాయకుడు గట్టికొప్పుల రాంరెడ్డి ఆశయాలను సాధించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండలంలోని తడకమళ్ల గ్రామంలో రాంరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. రాంరెడ్డి పేద ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతంరెడ్డి, ముడావత్ రవినాయక్, గౌతంరెడ్డి, పరుశురాములు, గాదె పద్మ, సైదమ్మ, వెంకటయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు మొదటివారంలో తల్లిపాల వారోత్సవాలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తల్లిపాల ప్రాధాన్యతను మహిళలకు, ప్రజలకు విస్తృతంగా వివరించేందుకు ఆగస్టు మొదటివారంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించనున్నామని నల్లగొండ జిల్లా మహిళా శిశు, దివ్యాంగుల సంక్షేమశాఖ అధికారి కృష్ణవేణి అన్నారు. విలేకరులతో మాట్లాడుతూ ఈ మేరకు రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ ఈనెల 30న మెమో జారీ చేశారని అన్నారు. తల్లిపాలతో శిశువు ఆరోగ్యంగా ఉంటారని, అదేవిధంగా తల్లి క్షేమంగా ఉంటుందని, క్షేత్రస్థాయిలో ప్రజలకు వారం రోజులు చైతన్యపరుస్తూ అవగాహన కల్పించాలన్నారు. చైతన్యం లేని కారణంగా సామాజిక పరిస్థితులు కారణంగా తల్లిపాల ప్రాధాన్యతను గుర్తించలేకపోతున్నారని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి, వైద్యారోగ్యశాఖ, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ ఆసుపత్రుల సహకారం తీసుకోని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఆమె వెంట సీడీపీవో మమత ఉన్నారు.



# బాల్యంలోనే లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి




**ప్రజాపక్షం/నల్లగొండ (నకిరేకల్):** విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా కృషి చేసినప్పుడే విజయం సాధించగలమని నకిరేకల్ మండల విద్యాధికారి మేక నాగయ్య అన్నారు. తాటికలు ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ గోల్డ్ వారు నిర్వహించిన యువ వికాసం కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యార్థులకు లయన్స్ క్లబ్ సేవలు ఎంతో అభినందనీయం అన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ గోల్డ్ అధ్యక్షులు లయన్ దాసోజు శ్రీనివాస్ పాఠశాల విద్యార్థులందరికీ డైరీలు పెన్నులు అందజేశారు. మోటివేషనల్ స్పీకర్ కోట్ల సాయికిరణ్ వ్యక్తిత్వ వికాసం పై, కెరీర్ గైడెన్స్ పై శిక్షణ ఇచ్చారు. క్రమశిక్షణ, పెద్దలను గౌరవించడం, దురలవాట్లకు దూరంగా ఉండడం, దేశభక్తిని కలిగి ఉండడం వంటి లక్షణాలు ఉత్తమ పౌరుడుగా ఎదగడానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చొక్కళ్ళ రవీంద్రాచారి, ఎద్దు శ్రీనివాస్, కన్నెగంటి శ్రవణ్, ఉపాధ్యాయులు పండుగ తిరుమలయ్య మోసంగి హరిశ్చంద్ర, మార్త రాములు, డా. సాగర్ల సత్తయ్య, నర్రా వెంకటరెడ్డి, లొట్లపల్లి కోటయ్య, నూకల జానయ్య పాల్గొన్నారు.

# పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి మరిచారు

**ప్రజాపక్షం/వేములపల్లి:** ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిన తర్వాత మరిచిపోయిందని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ అన్నారు, బుధవారం వేములపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వికలాంగుల హక్కుల పోరాట సమితి పెన్షన్ దారుల సమావేశం పాల్వాయి సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీశైలం మాదిగ మాట్లాడుతూ పెన్షన్ దారుల సంక్షేమం పట్ల అధికార పక్షానికి గాని ప్రతిపక్షానికి గాని ఆవగింజంత చిత్తశుద్ధి కూడా లేదని ఎన్నికల సమయంలో వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ వితంతువులకు ఒంటరి మహిళలకు వృద్ధులకు 4000 రూపాయలు పెన్షన్ ఇస్తామని ఆశ చూపి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి హామీలను మరిచిపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆగస్టు 1వ తారీఖున మిర్యాలగూడ పట్టణంలో శ్రీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన జిల్లా సన్నాహక సభకు నియోజకవర్గంలోని వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు గీత కార్మికులు నేత కార్మికులు అందరూ భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పుట్టల సైదమ్మ వెంకటేశ్వర్లు రజిని గోపమ్మ జిల్లా ఆనందం పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**ప్రజాపక్షం/మునగాల:** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మండల ఉపాధ్యక్షులు, ఆర్9 లిఫ్ట్ ఇన్‌ఛార్జి కాలే సామ్యేలు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని కృష్ణానగర్ గ్రామ పరిధిలోని ఆర్9 ఎత్తిపోతల పథకంకి స్థానిక రైతులతో కలిసి మొదటి దశ సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ముందస్తుగా తూమ్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మోటార్లు ఆన్‌చేసి సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా సామ్యేలు మాట్లాడుతూ జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ల సహకారంతో రైతుల సాగుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నీటిని అందిస్తామని తెలిపారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణానగర్, బరాఖత్‌గూడెం, ముకుందాపురం, నడిగూడెం మండలం రామాపురం, ఆకుపాముల, కోదండరామాపురం గ్రామాలకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ సకాలంలో రైతులకు సాగునీరు అందించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొంతు విజయ్, బేతం రామిరెడ్డి, గోపిరెడ్డి లక్ష్మారెడ్డి, సారెడ్డి కోటిరెడ్డి, బుత్కూరు వెంకటరెడ్డి, దేవరం శ్రీనివాసరెడ్డి, సక్రు నాయక్, హనుమారెడ్డి, గురవయ్య రైతులు పాల్గొన్నారు.

## విద్య, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై యుఎస్‌పిఎస్ పోరాటం





**ప్రజాపక్షం/కోదాడ:** విద్య, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి (యుఎస్‌పిసి) ఆగస్టు 5న తలపెట్టిన జిల్లా కేంద్రాల వద్ద ధర్నా సంబంధించిన కరపత్రాల ఆవిష్కరణ చేయడం జరిగింది. యుఎస్‌పిసి కన్వీనర్ బడుగుల సైదులు, కోకన్వీనర్ పాండురంగచారి లు మాట్లాడుతూ వివిధ జిల్లాలో కాంప్లెక్స్ సమావేశాలు జరుగుతునందున ఆగస్టు 1న నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని 5వ తేదీకి మార్చినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. అన్ని కేడర్ల బదిలీలు పదోన్నతులు షెడ్యూల్ ప్రకారం తక్షణమే విడుదల చేసి అమలు చేయాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, పిఆర్‌సి నివేదికను వెంటనే తెప్పించుకుని జూలై 1, 2023 నుండి అమలు చేయాలని, జీవో 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను వారి స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు మార్కేం దేయ, కాంప్లెక్స్ పరిధిలో ఉన్న తెలుగు భాషా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిసి గురుకుల డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్ గడువు పెంపు

**ప్రజాపక్షం/నందికొండ:** మహాత్మా జ్యోతిబా పూలే పురుషుల గురుకుల డిగ్రీ కళాశాల డిగ్రీ కోర్సు లలో మొదటి సంవత్సరం ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్స్ ప్రక్రియ గడువు ఆగస్టు 6 వరకు పొడిగించారని కళాశాల ప్రిన్సిపాల్ మాధవిలత తెలిపారు. దోస్త్ వెబ్ సైట్‌లో జూలై 31 చివరి తేదీన రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసిన విద్యార్థులు నేరుగా తమ కళాశాలలో అడ్మిషన్స్ పొందవచ్చని తమ కళాశాలలో నాణ్యతతో కూడిన విద్య,ఉచిత వసతి, నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలతోపాటు, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యా బోధన పోటీ పరీక్షలకు ప్రత్యేక బోధన,ఆటలలో ఆసక్తి కల విద్యార్థులకు ఫిజికల్ డైరెక్టర్ చే ప్రత్యేక శిక్షణ ఇవ్వబడునని ఆమె తెలిపారు.ఇతర వివరములకు 9640811664, 9642046006 నంబర్స్ ని సంప్రదించగలరని అన్నారు.

## ఫైనాన్షియల్ సర్వీస్‌పై అవగాహన




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** స్థానిక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాఖ నిర్వహించిన బీఎఫ్ఎస్ఐ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పెట్టుబడి అవగాహన కార్యక్రమంలో భాగంగా హెచ్‌డీఎఫ్‌సీ మ్యుచువల్ ఫండ్, ఖమ్మం బ్రాంచ్ రిలేషన్‌షిప్ మేనేజర్ ఎం.హేమంత్సాగ్, సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్, మ్యుచువల్ ఫండ్, షేర్స్ ఇన్వెస్ట్‌మెంట్ వంటి పెట్టుబడి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఫైనాన్సియల్ సర్వీస్‌పై అవగాహన కలిగి ఉండాలని, ఫైనాన్షియల్ ఇన్‌స్ట్రుమెంట్స్‌లో ముఖ్యంగా మ్యుచువల్ ఫండ్స్‌లో ఫైనాన్షియల్ క్రమశిక్షణతో ఇన్వెస్ట్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల వాణిజ్య శాఖ విభాగాధిపతి ఎం.శివకృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** నేడు మండల కేంద్రంలో ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఊట్కూరి వేమన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు మండల పరిధిలోని కొల్‌ముంతల్‌పహాడ్ గ్రామపంచాయితీలోని బాపూజీ నగర్‌లో నూతనంగా నిర్మించిన డ్రింకింగ్ వాటర్ పైప్‌లైన్‌ను ప్రారంభించి, మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో నూతనంగా నిర్మించిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులను పరిశీలించి, సాగర్ రోడ్డులోని జేబి కాలనీలో నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం హైదరాబాద్ రోడ్డులోని సాయికృప ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డులను లబ్దిదారులకు ఎంఎల్‌ఏ పంపిణి చేస్తారని వేమన్‌రెడ్డి తెలిపారు.

## విద్యార్థులకు మెరుగైన వసతులు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** వసతిగృహాలలోని విద్యార్థులకు మెరుగైన వసతులను కల్పించాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మీసాల వీరబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం డివైఎఫ్ఐ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్‌టి బాలుర వసతిగృహంను సందర్శించారు. విద్యార్థుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్‌లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం,మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, అధ్యయన వాతావరణం వంటి అంశాలపై చర్చించారు. విద్యార్థుల అభ్యున్నతే దేశభవిషత్తు అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఇందిరాల నరేష్,శంకర్,కృష్ణ,సాయి తదితరులు పాల్గొన్నారు.





## కాటమయ్య కిట్లు పంపిణీ

**ప్రజాపక్షం/తుంగతుర్తి(తిరుమలగిరి):** కల్లు గీత కార్మికులకు తాటిచెట్లు ఎక్కినప్పుడు ప్రమాదాల బారీన పడకుండా ఉండేందుకు ఆధునిక టెక్నాలజీతో రూపొందించిన కాటమయ్య రక్షణ కిట్లను ప్రభుత్వం అందజేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా గౌడ కులస్తులకు కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. బిసి కార్పోరేషన్, ఎక్సైజ్ శాఖల ద్వారా తెలంగాణ కల్లు గీత కార్మికుల సహకారంతో రక్షణ కిట్లను అందజేశారు. గీత కార్మికులను ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి




**ప్రజాపక్షం/కోదాడ:** ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల వ్యవసాయ మార్కెట్ వద్ద ఆటో డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్త పడాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ ధరించడం వల్ల ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని సూచించారు. రాంగ్‌రూట్‌లో డ్రైవింగ్ చేస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నరహరి, కానిస్టేబుల్ మోహన్‌రావు, చలపతిరెడ్డి, సంజీవరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీలత మృతికి కారణమైన నిందితులను శిక్షించాలి

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** దళిత యువతి శ్రీలత అనుమానాస్పద మృతికి కారణమైన నాగరాజు అనే నిందితుడిని కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ ప్రభుత్వ దవాఖానాలో జరిగిన పోస్ట్‌మార్టం సందర్భంగా శ్రీలత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్రీలత మృతి హత్యా? ఆత్మహత్యా? అన్న విషయాన్ని పోలీసు యంత్రాంగం నిగ్గు తేల్చాలని ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుంటానని నమ్మించి, కులం అడ్డుగా వచ్చిందని దళిత యువతిని హత్య చేశారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారని పేర్కొన్నారు. శ్రీలతను బంగ్లాలోకి తీసుకెళ్లి మత్తుమందు ఇచ్చి చంపి ఉరివేశారని కొందరు చెబుతున్నారని ఇది పరువు హత్యగా భావించాలని ఈ ఘటనకు బాధ్యులైనవారిపై ఖచ్చితంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి హత్య నేరంగా విచారించి శిక్షించాలని డిమాండ్ చేశారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని టిడిపి రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి నెల్లూరు దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం టిడిపి జిల్లా కార్యాలయంలో నల్లగొండ పార్లమెంట్ స్థాయి సమావేశం సూర్యాపేట నియోజకవర్గ మాజీ ఇంచార్జి నాతల రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి నెల్లూరు దుర్గాప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం చేయడం కోసం నల్లగొండ పార్లమెంట్ అధ్యక్షుని గా సమర్ధవంతమైన, కార్యకర్తలతో సత్సంబంధాలు కల్గి అందరిని గుర్తించే నాయకున్నీ సమర్ధవంతంగా పార్టీని నడిపించే నాయకున్ని జాతీయపార్టీ అధ్యక్షులు నారాచంద్ర బాబు నాయుడు అలోచించి తగిన వ్యక్తిని ఎవరిని నియమించిన వారి నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో




నల్లగొండ నియోజకవర్గ మాజీ ఇంచార్జి ఎల్ వి యాదవ్ , నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఇం చార్జి ముర్వా అరుణ్ కుమార్, దేవరకొండ నియోజకవర్గ మాజీ ఇంచార్జి వస్కుల కృష్ణయ్య, రాష్ట్ర నాయకులూ ముత్తినేని సైదేశ్వర్ రావు, బయ్యా నారాయణ, కాసుల సత్యం, నాయకులూ జడ రాములు యాదవ్, మాన్య నాయక్, జంగయ్య, ఇంజమూరి వెంకటయ్య, ఆకునూరి సత్యనారాయణ, గుండు వెంకటేశ్వర్లు, వాసు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా దందాపై విచారణ చేపట్టాలి



**మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి డిమాండ్**

**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో జరిగిన యూరియా బ్లాక్ మార్కెట్ దందాపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని, బాధ్యులైన చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డిని వెంటనే పదవి నుండి సస్పెండ్ చేయాలని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. చిట్యాలలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుండి వెలిమినేడు పిఏసిఎస్‌లో అనేక అవకతవకలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. రఘుమారెడ్డి సొసైటీని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. రైతులకు ఇవ్వాల్సిన యూరియాను అతని ఆదేశాలతో డిఈఎఫ్ ఏడి బ్లూ అనే ప్రైవేట్ కంపెనీకి అక్రమంగా విక్రయించారని, ఇప్పటికే ఒక్క లోడ్‌లో 50 బస్తాల చొప్పున దాదాపు 500 బస్తాలు ప్రైవేట్ సంస్థకు తరలించబడినట్లు ఆయన ఆరోపించారు. రైతులకు ఉచితంగా లేదా సబ్సిడీ రూపంలో ఇవ్వాల్సిన యూరియా అక్రమ పద్ధతితో తరలించడాన్ని చిరుమర్తి ఖండించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి కొలను సునిత, బిఆర్ఎస్ నాయకులు కొలను వెంకటేశం, కూరెళ్ళ లింగస్వామి, పొన్నం లక్ష్మయ్య తదతరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు, యువత, నాయకులు సహకరించాలని మోటకొండూరు నూతన ఎస్సై డి.అశోక్ అన్నారు. ఆయన బుదవారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో ప్రజలకు, యువతకు, వాహనదారులకు, బాటసారులకు సైబర్ నేరాలు, డ్రగ్స్, సీసీ కెమెరాలు, మూఢనమ్మకాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ముత్తిరెడ్డిగూడెం చౌరస్తా వద్ద వాహనా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలంతా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో మొబైల్‌లో ఓటీపీలు ఇతరులకు షేర్ చేయరాదని, గ్రూపుల్లో వచ్చే లింకుల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. మండలంలోని యువత డ్రగ్స్, చెడు వ్యసనాలు, ఆన్లైన్ బెట్టింగ్ బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని, ప్రతి గ్రామంలో మీరే వాలంటీర్లుగా ఉంటూ గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా బాధ్యతగా చూసుకోవాలని ఏదైనా జరిగితే పోలీసు వారికి సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. అత్యవసర పరిస్థితులలో 100, 112 టోల్ ఫ్రీ సేవలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది జాన్ రెడ్డి, మధు, చారి, ప్రదీప్, గ్రామ ప్రజలు గుర్రాల రవి, గుర్రాల మల్లయ్య, యువత తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభను అడ్డుకునేది ఏదీ లేదు

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** విద్యార్థులు లక్ష్యంపై గురి పెడితే ఉన్నత స్థాయిని సాధించగలరని జీనియస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, ప్రముఖ ఇంద్రజాలికుడు గద్ద పాటి రామకృష్ణ తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ సౌజన్యంతో చౌటుప్పల్ పురపాలిక తంగడపల్లి గ్రామం మండల పరిధిలోని దేవలమ్మ నాగారంలోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో బుధవారం ఇంద్రజాల ప్రదర్శనను వ్యక్తిత్వ వికాస శిక్షణ మిళితం చేసి నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కులము, మతం, పేదరికం ప్రతిభకు అడ్డు కాదని, ఎంతోమంది క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ఉన్నత స్థాయికి చేరుకున్నారని వివరించారు. ప్రపంచంలో ఒక మనిషిని పోలిన మనిషి మరొకరు ఉండరని నీకు నువ్వే ప్రత్యేకమని, ఉత్తమ ఫలితాలతో పాఠశాలకు జన్మభూమికి తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గురువారావు, ప్రధానోపాధ్యాయురాలు ధీరావత్ భార్గవి, లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ చైర్మన్ తీరందాసు జగన్నాథ్, కార్యదర్శి ఎండి.అతహర్ పాష, కోశాధికారి చిలువేరు మంగయ్య, లయన్స్ కటకం ప్రశాంత్, సంపూర్ణ చారి తదితరులు పాల్గొన్నారు.






## కార్మికుల హక్కుల సాధనకు పోరాటం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** కార్మికుల,కర్షకుల హక్కుల సాధనకై ఐఎన్‌టియూసి నిరంతరంగా పోరాటాలు చేస్తుందని ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ అన్నారు. బుధవారం ఐఎన్‌టియూసిలోకి సిఐటియుకి చెందిన పలువురు రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు చేరారు. వారికి నాగన్న గౌడ్ ఐఎన్‌టియూసి కండువాలు కప్పి యూనియన్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సు కొరకై రాష్ట్ర భారీనీటిపారుదల,ఆహార,పౌరసరఫరాల శాఖా మాత్యులు నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి కార్మికుల వెన్నంటే ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియూసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య గౌడ్,ఐఎన్‌టియూసి బ్లాక్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాద్ రెడ్డి,ఐఎన్‌టియూసి మండల అధ్యక్షులు మేళ్ళచెర్వు ముక్కంటి,పట్టణ అధ్యక్షులు పాశం రామరాజు,సలిగంటి జానయ్య,మేకపోతుల వీరబాబు,సోమగాని బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 7న 'గుట్ట'కు బిజెపి చీఫ్ రామ-చందర్ రావు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా యాదగిరిగుట్టలో జరిగే చేనేత సెల్ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు రానున్నట్లు జిల్లా కన్వీనర్ గంజి బస్వలింగం తెలిపారు. బుధవారం భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంలో చేనేత సెల్ ఆధ్వర్యంలో హ్యాండ్లూమ్ డే సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ గ్రహీతలు, రాష్ట్ర జాతీయ అవార్డు గ్రహీతలు కూడా సమావేశానికి హాజరు కానున్నట్లు చెప్పారు. కావున అధిక సంఖ్యలో చేనేత కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చెయ్యాలి అని అన్నారు. ఈ సమావేశంలో మాజీ చేనేత సెల్ రాష్ట్ర కన్వీనర్ యెన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ రచ్చ శ్రీనివాస్, మాజీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ ఏలే చంద్రశేఖర్, ఏలేరు సత్యనారాయణ, భోగ పండు, ఉడుత రామచందర్, నల్ల పోశెటీ తదితరులు పాల్గొన్నారు.

## అమరుల యాదిని జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/చిట్యాలః** కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 'అమరుల యాది' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 2 నుండి 18 వరకు జరిపే మోటార్ సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామను గుళ్ళ అచ్చాలు విజప్తి చేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సంఘం మండల శాఖ సమావేశంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నార్కట్‌పల్లి మండలం ఔరవాణి గ్రామంలోని స్వర్గీయ బైరు మల్లయ్య విగ్రహం నుండి జిల్లాలోని వివిధ గ్రామాలలోని అమరుల సభలు జరుపుతూ సమస్యల పరిషరం కోసం ఈ యాత్రను కొనసాగించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 18న సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని నల్లగొండలో ముగింపు సభ జరుగనున్నట్లు అచ్చాలు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు గుణగంటి కృష్ణయ్య, నకిరేకంటి రాములు, సైదులు, నాతి వెంకట్రామయ్య, ఊడుగు సత్తయ్య, పాలకూరి వెంకన్న, వెంకటయ్య, కట్టంగూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.



# సమాధులు కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : భువనగిరి పట్టణంలోని తాతా నగర్ వద్ద ఉన్న స్మశాన వాటికలో సమాధులు (గోరీలు) కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన స్మశాన వాటికల పరిరక్షణ సమితి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సమాధులను కూల్చిన స్మశాన వాటిక వద్ద నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ సందర్భంగా సమితి నాయకులు పెంట నరసింహ, ఎనబోయిన ఆంజనేయులు, ఉడుత భాస్కర్, సాధు విజయ్‌లు మాట్లాడుతూ పట్టణంలోని తాతానగర్‌లో 164 సర్వే నంబర్‌లో గల ఒక ఎకరం 6 గంటల భూమి లో గత 60 సంవత్సరాల నుండి పట్టణంలోని ముదిరాజ్, గంగపుత్ర కులస్తులు మరణిస్తే ఇక్కడే ఖననం చేసేవారని చెప్పారు. పట్టణం దిన దిన అభివృద్ధి చెందటంతో హైదరా బాద్ హనుమ కొండ రహదారి ఎడమ వైపు కలిగి ఉన్న సమా ధుల భూములకు రెక్కలు రావడంతో ఈ భూములు తమవే అంటూ తామే పట్టిదారులమంటూ కొందరు స్థానికుల సహకారంతో సమాధులను కూల్చి వేశారని ఆరోపించారు. అప్పట్లో సమాధులు (గోరీల) కోసం ఎకరం 6 గుంటలు కేటాయించడం జరిగింది. ముఖ్యంగా ఈ సర్వే నెంబర్లు అందుకోసం సుమారు 80 నుండి 90 సమాధులను తొలగించారని చెప్పారు. గతంలో కొందరు ముదిరాజుల సమాధులను కూల్చి వేసే ప్రయత్నం చేయగా భువనగిరి టౌన్ పోలీసులు వారిపై కేసు నమోదు చేసి చార్జీ దాసరి చేసినట్లు అన్నారు. మరొకసారి ఇరువర్గాలు చేసుకున్న ఫిర్యాదుల మేరకు మరో వర్గం వారి పై కేసు నమోదు చేసినట్లు తెలిసింది. రెండు కేసులు కోర్టులో పెండింగ్లో ఉన్నప్పటికీ కొందరు నేతల సహకారంతో సమాధుల తొలగించి భూములను అమ్ముకునేందుకు చేస్తున్న ప్రయత్నాలను ప్రభుత్వాధికారులు అడ్డుకొని భవిష్యత్తు తరాల కోసం వైకుంఠధామంగా ఏర్పాటు చేయాలన్నారు. తరతరాలుగా కొనసాగుతూ వస్తున్న ముదిరాజులు గంగపుత్రుల, ఇతరేతర కులాల బొందల గడ్డ స్థలాలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు బీసుకుంట్ల సత్యనారాయణ, బోయిన బాలయ్య, శాగంటి నరసింహ, గుర్రాల మల్లేష్, శివ శంకర్, భగత్, మంద అశోక్, సామల భాస్కర్, గుర్రాల శివ నాగేందర్, నాగరాజు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని దుబ్బాక గ్రామంలో ఇందిరమ్మ నిర్మాణ పనులను ఎంపీడీవో రాములు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో, ఏపీవో, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## ఎస్ఐ ఉపేందర్‌కు వీడ్కోలు సన్మానం



**ప్రజాపక్షం/మోటకొండూర్** : గత కొంతకాలంగా మోటకొండూర్ ఎస్సైగా నాగుల ఉపేందర్ యాదవ్ పనిచేసి బదిలీపై ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌కు వెళుతుండగా మోటకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘు నాథ రాజు, మాజీ మండల అధ్యక్షులు శిరబోయిన మల్లేష్ యాదవ్‌లు శాలువా కప్పి వీడ్కోలు సన్మానం చేశారు.

## గొర్రెలకు బ్లూటంగ్ టీకాల పంపిణీ

**ప్రజాపక్షం/మోటకొండూర్** : యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని తేర్యాలలో గొర్రెలకు బ్లూటంగ్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, బి.శ్రీశైలం, ఎల్ఎస్ఎఈ మహేందర్, తేర్యాల గొర్రెల పెంపకందారుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీకాంత్, రైతులు, మోటే గణేష్, మంత్రి ముత్యాలు, కోరే సత్తయ్య, మోటే ఐలయ్య పాల్గొన్నారు.



## కొత్త బాలికా సంరక్షణ పథకానికి తూట్లు



**ప్రజాపక్షం/ మానవపాడు:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం జల్లాపురం గ్రామానికి చెందిన సామాజిక శాంత కుమార్ ప్రభుత్వ అధికారుల పై ఫైర్. ఈ కార్యక్రమంలో శాంతకుమార్ మాట్లాడుతూ కొత్త బాలికా సంరక్షణ పథకం కింద 2007 సంవత్సరములో అప్పట్లో ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పాలసీ భీమా సదుపాయని చేర్చి కొన్ని మార్పులు చేసి కొత్త బాలిక సంరక్షణ పథకం ప్రవేశపెట్టారు. కుటుంబంలో ఒక కుమార్తె ఉంటే ఆమెకు 20 ఏళ్ళు నిండిన వెంటనే లక్ష రూపాయలు చెల్లిస్తామని ఇద్దరూ అమ్మాయిలుంటే నిర్ణీత గడువు తర్వాత ఒక్కొక్కరికీ 30 వేల చొప్పున అందిస్తామని వారికి 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ పూర్తి అయ్యే వరకు ఏడాదికి 1200 ఇస్తామని ఆడపిల్లల తల్లిదండ్రులు మరణిస్తే భీమా పరిహారం ఉంటుందని ప్రకటన చెయ్యడంతో అప్పట్లో జల్లాపురం గ్రామంతో పాటు మండలంలో వివిధ గ్రామాలలో కొంత మంది ప్రజలు ఒక్కరు లేదా ఇద్దరి ఆడ పిల్లలకు మాత్రమే తమ సంతానమును తగ్గించుకోవడం జరిగింది. ఇలా చేసుకున్న వారికి అప్పటి ప్రభుత్వం ఎల్ఐసి పాలసీ ప్రీమియం ఎల్ఐసి బాండ్లు కూడ వారికి ఇవ్వడం జరిగింది. ఎల్ ఐసి బాండ్లు కలిగిన వారు మండల ఐసీడీఎస్ సిడిపిఓ కార్యాలయంలో గతంలో ఉన్న ప్రభుత్వ అధికారుల చుట్టూ లబ్ధిదారులు తమ కాళ్ళు అరిగే విధముగా తిరుగుతునన్నా అధికారులు మాత్రం పట్టించుకోకుండా బాండ్లు ఇప్పుడు చెల్లడం లేదని లబ్ధిదారులకు బడ్జెట్ ఇస్తారా ఇవ్వరా అని ఎలాంటి సమాధానం చెప్పకుండా ప్రభుత్వాధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని సామాజిక కార్యకర్త శాంతకుమార్, బాధితుడు గణపతి నాయుడు ఇప్పుడు ఉన్న నియోజకవర్గం సిడిపిఓ ప్రభుత్వ అధికారి సుజాత కి తమ ఆవేదనను వివరించడం జరిగింది. మీరైనా ఇట్టి సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టి తీసుకెళ్లి ఇలాంటి ఎల్ఐసి బాండ్లు కలిగిన లబ్ధిదారులకు బడ్జెట్ వచ్చే విధముగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.

## అక్రమ దందాలపై నిఘా

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం, దూమపానం చేయడం లాంటివి చట్టరిత్యా నేరం అని ఎస్ఐ లోకేష్ బుధవారం తెలిపారు. అసాంఘీక కార్యకలాపాలపై మండల వ్యాప్తంగా నిఘా ఉంచాం అని అక్రమ సిట్టింగ్‌లు, బహిరంగంగా మద్యం తాగడం, సిగరేట్ తాగడం, అసంఘీక చర్యలకు పాల్పడే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. పోలేపల్లి గేట్ వద్ద ఉన్న వైన్‌షాప్‌లలో ఎక్కడైనా మైనర్లకు మద్యం అమ్మినట్లు తెలిస్తే వైన్ షాప్‌ను సీజ్ చేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత ఉండాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి నేరాలకు పాల్పడుతున్నారని, యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. అక్రమ ఇసుక, బియ్యాన్ని తరలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## పరామర్శ

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పార్వతీ బిక్షపతి, ములకలపల్లి గ్రామానికి చెందిన పిఎసిఎస్ డైరెక్టర్ దుంబాల రామచంద్రయ్య తల్లి దుంబాల ఎల్లమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాలను బుధవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శాగర్ల పరమేష్ యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్ చెక్కల మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఇరగదీడ్ల శ్రీశైలం నాయకులు రవీందర్ నాయక్ పాల్గొన్నారు.





## సాగునీటిని విడుదల చేయాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ముక్త్యాల బ్రాంచ్ మేజర్ కాలువకు తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని డిఆమండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ హుజూర్‌నగర్ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ ఆయకట్ట క్రింద ప్రాంతమైన హుజూర్‌నగర్‌లో రబీ సీజన్ ప్రారంభమై సుమారు రెండు నెలలు గడుస్తున్నప్పటికీ కూడా నేటికి నీటిని విడుదల చేయకపోవడం దురదృష్టకరమన్నారు. నీరు విడుదల చేయకపోవడం వలన రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. ఈ కార్యక్రమంలో గుండా గోపి,విజయ్, నాగరాజు పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతో ప్రకాశించాలి



**ప్రజాపక్షం /భువనగిరి :** తరగతి గది పుస్తక పఠనంతో ప్రకాశించాలని కస్తూరి తెలంగాణ విద్యా వికాస వేదిక నాయకులు ప్రభాకర్ తెలిపారు. భువనగిరిలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో విద్యారంగం స్థితిగతుల్ని మార్చడానికి, వివిధ నివేదికలు ఎత్తిచూపుతున్న కనీస ప్రమాణాలను సాధనకు టీచర్లు తరగతి గదిలో విద్యార్థుల్లో భాష అభిరుచిని సాహిత్య సంస్కృతిక మానవీయ విలువలను పెంపొందించడానికి పుస్తక పఠనం ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగవర్ధన్ రెడ్డి, ప్రధానో పాధ్యాయులు రవికుమార్, జూనియర్ కాలేజీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా తేజంరెడ్డి

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల నూతన ఎస్ఐగా యంజ తేజం రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మండలంలో పనిచేసిన ఎస్ఐ సైదులు హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటి పోలీస్ స్టేషన్‌కు బదిలీ పై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తేజం రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలు శాంతిభద్రతల విషయంలో పోలీసులకు సహకరించాలని అన్నారు. మండలంలో అక్రమ మద్యం, గంజాయి, మాధకద్రవ్యాల వినియోగంపై కఠినంగా చర్యలు తీసుకుంటామని, అక్రమ ఇసుక తరలించే వారిపై చర్యలు ఉంటాయని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైన చర్యలు తీసుకుంటానని ఎస్ఐ హెచ్చరించారు.

## దేవస్థాన అన్నదాన కార్యక్రమం ప్రసాద్ స్కీమ్ భవనంలోనే

**ప్రజాపక్షం/ఉండవెల్లి:** జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను దర్శించుకున్న భక్తులకు ప్రసాద్ స్కీం భవనంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవాలయం కార్యనిర్వహణాధికారి ఆర్.పురేందర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నాడు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి గురువారం తెల్లవారుజామున నుంచి గో సహిత గృహ ప్రవేశం ఉదయం 11 గంటలకు పూర్ణహుతి సమర్పణ మధ్యాహ్నం 12 గంటలకు జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం మధ్యాహ్నం 1 గంటలకు ప్రారంభమవుతుంది.



# స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలి



**- నాణ్యమైన వైద్య సేవలను అందించాలి**
**- కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**ప్రజాపక్షం/పాల్వంచ :** వర్షాకాలంలో నీటి కాలుష్యం పెరుగుతుందని, దానికి అనుగుణంగా నీటి పరీక్షలు నిర్వహించి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్‌వి. పాటిల్ అన్నారు. మండల పరిధి తోగ్గూడెంలో గల మిషన్ భగీరథ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటును బుధవారం సంధర్శించి పరిశీలించారు. ఈ సంధర్భంగా ప్లాంట్‌లో గ్రిడ్ నుండి నీటి ప్రవాహం, నీటి నిల్వ సామర్థ్యం, రోజువారీ మండల డిమాండ్, గ్రామాల వారీగా నీటి సరఫరా స్థితిగతులను సంభందిత అధికారులను అడగి తెలుసుకొన్నారు. ప్లాంట్‌లో వివిధ ప్రక్రియలో అమలు చేస్తున్న నీటిశుద్ధిని, అందుకు చేపడుతున్న పలు పరీక్షల ప్రమాణాలను, నిర్వాహణలో ఉనటువంటి సాంకేతిక పరికరాలు, ఫిల్టర్ల పనితీరు, కెమికల్ డోసింగ్ తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ..వర్షాకాలంలో నీటి కాలుష్యం తీవ్రంగా పెరుగుతుందని దానికి అనుగుణంగా నీటిశుద్ధి పరీక్షలు నిర్వహించి పరిశుభ్రమైన నీటిని సరఫరా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. వాటర్ ఫిల్టర్ బెడ్ భవనంపై సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని దీనితో విద్యుత్ ఉత్పత్తిని చేయొచ్చన్నారు. దీనికి తగు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. వాటర్ ప్లాంట్ ఆవరణంలోని ఖాళీ ప్రదేశంలో ఆదాయం వచ్చే మొక్కలు నాటాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్‌వి. పాటిల్ అన్నారు. జగన్నాధపురంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలు, ఓపి రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్‌పేషెంట్ వార్డు, వ్యాక్సినేషన్ గదులను, మెడికల్ ఆఫీసర్, సిబ్బంది హాజరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. విధి నిర్వాహణలో ఎవరూ అలసత్వం ప్రదర్శించకూడదన్నారు. అలా కాకుంటే కఠిన చర్యలు తప్పదని హెచ్చరించారు. రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. ప్రతినిత్యం రోగులను పర్యవేక్షించాలన్నారు.అందుబాటులో ఉన్న మందుల గురించి ఆరా తీశారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ఆసుపత్రి సిబ్బంది సమయ పాలన పాటిస్తూ విధుల్లో నిభద్దత చూపాలన్నారు.అవసరమైన అన్ని రకాల వ్యాక్సిన్‌లు స్టాక్ పూర్తి అయ్యేలోగా ముందుగానే ఇండెంట్ చేసి అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.కాలం చెల్లిన మందులపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.నిభంధనల మేరకు గర్భిణీల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఆసుపత్రికి వచ్చే వారికి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని ఆదేశించారు. అందుతున్న వైద్య సేవలపై, వైద్యులు అందుబాటులోఉంటున్నారా? లేదా అని రోగులను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకొన్నారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ నళిని, తహాశీల్దార్ దారా ప్రసాద్, ఆసుపత్రి వైద్యులు రాజు, మిషన్ భగీరథ డిఈ సాయి, ఏఈ వెంకటేష్, పలు శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

**ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు**




**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** పారిశుద్ధం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు హెచ్చరించారు. మండలం లోని కోనాయిగూడెం లో బుధవారం పర్యటించారు. పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. వర్షాకాలం సీజన్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరించారు. ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రతీ ఇంటిని సందర్శించి నిల్వ ఉన్న నీటి వలన జరిగే ప్రమాదాలను వివరించాలని సూచించారు. పారిశుద్ధం పై అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలని అన్నారు. సిబ్బందితో పనులు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలని అన్నారు. విధుల పట నిరక్యం వహిసే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరంఎంపీడీఓ యం.యర్రయ్య స్థానిక గురుకుల బాలికల పాఠశాల ను సందర్శించారు. వంట గదులను పరిశీలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులను కలిసి పారిశుద్ధం గురించి వివరించారు. సీజనల్ వ్యాధులు రాకుంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శివ, పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్ కూమార్, ఏఎన్ యం పద్మ, ఈజీఎస్ ఎఫ్ఎ తిగుళ్ల భాస్కర్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత



**ప్రజాపక్షం/పినపాకః** పినపాక మండలం పాత రెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని చింతల బయ్యారం గ్రామానికి చెందిన పానెం లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం వెంటనే తెలుసుకొని ఉప సర్పంచ్ మునిగల సంతోష్, గ్రామ యువకులు ఆధ్వర్యంలో వారి దశదిన కర్మల నిమిత్తం కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం,రూ 3,000 ఆర్థిక చేయూతను అందించారు. ఈ కార్యక్రమంలో పొనగంటి కిషోర్, మునిగల సంతోష్ ,బొల్లె నరేష్, జింక నాగరాజు, కురుకూరి శ్రీనివాసరావు, పొనగంటి సాయి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఆర్టిఐ కమిషనర్ల పర్యటన




**ప్రజాపక్షం/ భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో రెండు రోజుల పాటు ఆర్‌టిఐ కమీషనర్లు పి.వి శ్రీనివాసరావు, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డి పర్యటించనున్నట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ఈ రెండు రోజులు పర్యటనలో భాగంగా గురువారం ఉ.11 నుండి మ.2 గం. వరకు అన్ని శాఖల ప్రజా సమాచారాధికారులు, అప్పిలేట్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారు. మ.3 గం. నుండి సా.5 గం. వరకు అప్పీలు దారులతో విచారణ నిర్వహించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. శుక్రవారం ఉ.11గం నుండి మ.2 గం.వరకు మరో విడత విచారణ జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా అన్నిశాఖల పిఐఓలు, అప్పిలేట్ అధికారులు 6(1)క్రింద దాఖలైన ఆర్‌టిఐ దరఖాస్తులు, రశీదులు, ప్రశ్నలు, సమాధానాలు అవసరమైన పాయింట్ వారి కౌంటర్ సమాచారంతో విచారణలకు హాజరు కావాలని, కలెక్టర్ ఆదేశించారు. సమాచార హక్కు చట్టం అమలులో పారదర్శకత పెంపొందించడంలో భాగంగా ప్రతీ కార్యాలాయంలో ఆర్‌టిఐ బోర్డులను మార్గదర్శకాల ప్రకారం నవీకరరించి ప్రదర్శించాలని, ఇందుకు తగిన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## మద్యం సిండికేట్‌పై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/పాల్వంచ :** పాల్వంచలో అక్రమంగా నడిపిస్తున్న మద్యం సిండికెట్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలని సేవాలాల్‌సేన మండల అద్యక్షులు జర్పుల పరమేష్ అన్నారు. బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. మండలంలో ప్రభుత్వ అనుమతితో 13 మద్యం షాపులు మాత్రమే ఉన్నాయని అన్నారు. కానీ బెల్ట్‌షాపుల రూపంలో అనధికారికంగా 1000కి పైగా పాన్‌షాపులు, కిరాణ షాపులు తదితర వాటిలో మద్యం అమ్మకాలు సాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ అనుమతి పొందిన దుకాణాలకు సరఫరా అయ్యే మద్యాన్ని సిండికేట్‌కు తరలించి అధిక ధరలకు బెల్ట్ షాపులకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. సిండికేట్ షాపుపై విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## మండలంలోని రోడ్లన్నీ అస్తవ్యస్తం



**ప్రజాపక్షం/ దుమ్ముగూడెంః** మండల పరిధిలోని వీరభద్రాపురం కొమరం, కనితి వారి గుంపు వెల్లే రహదార్లు పూర్తి అస్తవ్యస్తంగా ఉన్నాయని సిపియం జిల్లా కమిటి సభ్యులు యలమంచి వంశీ కృష్ణ డిమాండ్ చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ మండలమైన దుమ్ముగూడెంలో పలు గ్రామాలు ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోవడం లేదని విమర్శించారు. కనీస వసలులైన త్రాగు నీరు, సాగు నీరు, విద్యా వైద్యం, రోడ్లు విషయంలో ఎన్ని ప్రభుత్వాలు మారిన అభివృద్ధి కానరరావడం లేదని విమర్శించారు. గ్రామాల్లో సరైన రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఎవరి పట్ట నట్టు వ్యవహరిస్తున్నారని దుయ్యపట్టారు. కొన్ని రోజులుగా వీది లైట్లు వెలగక అటు రోడ్లన్ని బురద మయంతో రాత్రి సమయంలో ఎపుడు ఏ ప్రమాదం జరుగుతుందోని ప్రజలు బయభ్రాంతులు గురౌన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరం చంటి సోయం వెంకటేశ్వరావు, కొమరం పెంటయ్య, కొమరం చిట్టిబాబు, శ్రీను, ననవీన్ పవన్ కుమార్ లక్ష్మి నర్స్ ముత్యాల రావు, తదిరతులు పాల్గోన్నారు.

## వసతి గృహాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి



**ప్రజాపక్షం/పాల్వంచ :** వర్షాకాలం ప్రారంభమైనందున విష జ్వరాలు ప్రభలకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి సంక్షేమ వసతి గృహాలలో ఆరోగ్య శిభిరాలు ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వర్క అజిత్ డిమాండ్ చేశారు. స్థానిక చంద్రా రాజేశ్వరరావు భవన్‌లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యమర్తల సమావేశం బుధవారం జరిగింది. ఈ సంధర్భంగా అజిత్ మాట్లాడుతూ .. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వర్షాకాలం ప్రారంభమైన నేపద్యంలో సంక్షేమ వసతి గృహాలలో తక్షణమే పారిశుద్ధ్య పనులు చేపట్టి విద్యార్థులకు అంటు వ్యాధులు రాకుండా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని హాస్టల్స్‌లో హెల్త్ క్యాంపులు నిర్వహించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎస్‌టి వసతి గృహాలలో మాత్రమే ఏఎన్‌ఎంలు ఉన్నారని, మిగతా ఎస్‌సి, బిసి, ఆశ్రమ సంక్షేమ వసతి గృహాలలో ఖాళీగా ఉన్నటువంటి ఏఎన్‌ఎల పోస్టులను భర్తీ చేసి అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి జ్వరాల భారిన పడకుండా విద్యార్థులకు దోమ తెరలను అందజేయాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్, జిల్లా సమితి సబ్యులు రాజ్‌కమల్, లాల్‌పాషా, రామక్రిష్ణ, శ్రీకాంత్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/వైరాః** వైరా మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపనల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదవాడి సొంతింటి కలను సహకారం చేస్తూ అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు అనంతరం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, పొదిల హరినాథ్, పుచ్చకాయల వీరభద్రం, మొక్కా శేఖర్‌గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, బోళ్ళ గంగారావు, పల్లపు కొండలు, ఫణితి శ్రీను, పమ్మి అశోక్, గజ్జెల్లి వెంకన్న, శీలం చంద్రశేఖర్‌రెడ్డి, పల్లపు రమేష్, పల్లపు రాజు, ఓర్సు గోపి పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మున్సిపల్ కమిషనర్



**ప్రజాపక్షం/వైరాః** వైరాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం వైరా మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రతిరోజు భోజనాలు ఎలా ఉంటున్నాయి, రుచికరంగా ఉంటున్నాయా నాణ్యత ఏమన్నా లోపం ఉన్నదా మెనూ ప్రకారం భోజనం ఏర్పాటు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్‌తో కమీషనర్ చింతా వేణు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనకు అనుగుణంగా మెనూ అమలు చేయాలని విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని భోజనాల పట్ల నిర్లక్ష్యం వహిస్తే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సమత తదితరులు పాల్గొన్నారు.

# పేద వర్గాలకు ఎర్రజెండానే అండ



- నిబద్ధత గల కార్యకర్తలు కమ్యూనిస్టులే
- జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా
- 30 మంది సిపిఐలో చేరిక

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** పేద వర్గాల వారికి ఎర్రజెండానే భరోసా అని, వారికే ఏ కష్టం వచ్చినా ముందుండేది సిపిఐనే అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని గాజులరాజం బస్తీ, లక్ష్మీదేవిపల్లికి చెందిన 30మంది యువకులు బుధవారం సిపిఐలో చేరారు. దీటి రాజ శ్రీనివాస్, మోడెం మోహన్ రావు, ఎండి అబ్దుల్ రహమాన్, హేమంత్ తదితరుల నాయకత్వంలో పార్టీలో చేరిన యువకులకు ఎర్ర కుండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసేది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలే అని, ప్రజలకు అందిస్తున్న సేవల ఫలితంగానే నియోజకవర్గంలో సిపిఐకి నానాటికీ జనాధరణ పెరుగుతోందన్నారు. ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు కృషితో కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి శరవేగంగా సాగుతోందని, ప్రజలకు కావాల్సిన మౌళిక అవసరాలను గుర్తించి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, పట్టణ నాయకులు ఎండి యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, మాచర్ల శ్రీనివాస నేరెళ్ల రమే,వ, బత్తుల సురేష్, గడ్డం ప్రభాకర్, గడ్డం సతీష్‌బాబు, పల్నాటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగించాలి

- వైద్యుల హాజరు సక్రమంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ వైద్యులతో ఆసుపత్రుల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించాలన్నారు. జిల్లాలో నాలుగు ఏరియా ఆసుపత్రులు, మూడు సామాజిక ఆరోగ్య కేంద్రాలు, వైద్య విధాన పరిషత్ ద్వారా నిర్వహించబడుతున్నాయన్నారు. సత్తుపల్లి, మధిర, కల్లూరు ఏరియా ఆసుపత్రుల నూతన భవనాలు పూర్తయి ప్రారంభానికి సిద్ధమయ్యాయన్నారు. ప్రారంభానికి ముందే త్రాగునీరు, పవర్ సప్లయ్, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఉండేటట్లు చూడాలన్నారు. త్రాగునీటికి మిషన్ భగీరథ ద్వారా ఏర్పాటు చేయాలన్నారు. వైద్యుల హాజరు సక్రమంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. వైద్యులంతా ఆధార్ అధారిత హాజరు యాప్‌లో రెండు రోజుల్లో నమోదు కావాలన్నారు. అనుమతి, సమాచారం లేని గైర్హాజరు అవ్వరాదని క్షేత్రస్థాయిలో వెళ్లాల్సి వస్తే హాజరు నమోదు పిదప వెళ్లాలన్నారు. ప్రతి రోజు హాజరు నివేదిక సమర్పించాలన్నారు. అందుబాటులో ఉన్న పరికరాల ఆడిట్ చేయాలని ప్రతి పరికరం పని చేసే విధంగా మరమ్మతులు పూర్తి చేసుకుని సమర్థవంతంగా వినియోగించాలన్నారు. అవసరమైన మందులు ఆసుపత్రిలో ఉండాలన్నారు. బయట మందులు రోగులకు రాయకూడదన్నారు. మేజర్ ఆపరేషన్లు చేపట్టాలన్నారు. బ్లడ్ బ్యాంక్, డయాలసిస్ యూనిట్, మార్చురీల ఏర్పాటుకు అవసరమైన చోట ప్రతిపాదనలు పంపాలన్నారు. ప్రభుత్వ వైద్యులు సేవాధృక్పథంతో పని చేయాలన్నారు. ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని మంచి ఫలితాలు తీసుకు రావాలన్నారు. ఈ సమావేశంలో డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రాజశేఖర్, ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యశాఖ ఈఈ ఉమామహేశ్వరరావు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ వేగవంతం చేయాలి



- లే అవుట్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి
- రోప్‌వే స్థలాన్ని పర్యాటక శాఖకు బదిలీ చేయాలి
- అభివృద్ధి పనుల భూ సేకరణ అంశాలపై సమీక్షించిన కలెక్టర్

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారులు, ఖమ్మం ఖిల్లా రోప్ వంటి అభివృద్ధి పనుల భూ సేకరణ అంశాలపై బుధవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు, అవసరమైన భూ సేకరణ తదితర అంశాలను అధికారులు వివరించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ వర్కింగ్ మ్యాప్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల్లో రైతులు అంగీకరించిన స్థలం, ప్రభుత్వ పట్టా భూముల్లో పనులు వేగవంతం చేయాలన్నారు. రైతుల పొలాలకు ప్రత్యామ్నాయంగా ప్లాట్లను కేటాయిస్తున్నామన్నారు. రైతులకు అందించే లే అవుట్ ప్లాట్లలో అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్, విద్యుత్ సరఫరా పనులు వేగవంతం చేయాలన్నారు. రైతులకు లే అవుట్‌లో జరిగే అభివృద్ధి పనులు చూపించి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూములు స్వచ్ఛందంగా అప్పగించేలా కృషి చేయాలన్నారు. లే అవుట్‌లో 10 మీటర్ల బ్రిడ్జి నిర్మాణ పనులకు డిజైన్ ఫైనల్ చేయాలన్నారు. హైదరాబాద్‌లోని ప్రైవేట్ లే అవుట్ తరహాలో ఇక్కడ లే అవుట్ అభివృద్ధి చేయాలన్నారు. ఖమ్మం రోప్‌వే నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. లబ్దిదారులకు ప్రత్యామ్నాయంగా వైద్య కళాశాల సమీపంలో ప్లాట్లు కూడా ఇస్తున్నామని అక్కడే హైవే కూడా వస్తుందని మంత్రి చేతుల మీదుగా పట్టాల పంపిణీ ఏర్పాటు చేయాలన్నారు. రోప్‌వే స్థలాన్ని పర్యాటక శాఖకు బదలాయించాలన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం కోసం అవసరమైన భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జాతీయ రహదారుల ఎంట్రీ, ఎగ్జిట్, సర్వీస్ రోడ్ల నిర్మాణం జరగాలని తెలిపారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఎస్‌ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డివో జి. నర్సింహారావు, నేషనల్ హైవే మేనేజర్ దివ్య, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్లు సైదులు, రాంప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికై ప్రాథమిక దశ నుండే విద్యార్థులు నిష్ణాతులైయ్యే విధంగా అనేక సంస్కరణలు చేపట్టి గిరిజన విద్యార్థులను వారు అనుకున్నదని సాధించే వరకు ఆహర్నిశలు పాటుపడేలా తోడ్పాటు అందిస్తున్నామని ఐడిడిఎ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. బుధవారం అశ్వారావుపేట మండలం కొండతోగు గ్రామంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కలిసి అంగన్వాడీ పాఠశాలలో తాత్కాలిక జిపిఎస్ పాఠశాలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఎసిఎంఓ రమేష్, ఎటిడిఓ చంద్రమోహన్, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నానో డిఏపి యూరియాపై అవగాహన



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** నానో డిఏపి, నానో యూరియాపై వ్యవసాయ శాఖాధికారులు రైతులకు అవగాహన కల్పించారు. బుధవారం మండల పరిధిలోని మంగ్యాతండా గ్రామ పంచాయతీలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నానో యూరియా, డిఏపి ఎరువుల ఉత్పత్తుల గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరరెడ్డి మాట్లాడుతూ మండలంలో పత్తి పంటను బోదలు సాళ్ల పద్దతిలో అధికంగా సాగు చేయడం జరుగుతుందన్నారు. ఈ పద్దతిలో పాట్లు చేసే వీలుండదని రసాయనిక ఎరువులైన యూరియా, డిఏపిని భూమి మీద వేసినట్లయితే రసాయన ఎరువు వర్షానికి కొట్టుకుపోవడం, ఎండకు ఆవిరి కావడం జరుగుతుందన్నారు. పంట మొక్కలు వాటిని తీసుకోకపోగా కలుపు అధికంగా వచ్చే అవకాశం ఉందన్నారు. రైతులు భూమి మీద అందించకుండా పైపాటుగా ఆకుల మీద నానో యూరియా, డిఏపిలను పిచికారి చేసినట్లయితే మొక్క సమర్థవంతంగా ఎరువును ఉపయోగించుకుంటుందన్నారు. నీటి వసతులు ఉన్న రైతులు తప్పనిసరిగా ఆయిల్ పామ్ పంటను సాగు చేయాలని సూచించారు. రైతులకు క్షేత్రస్థాయిలో నానో యూరియా డిఏపి పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో వేదవ్యాస్, గ్రోమోర్ కంపెనీ ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి పిఎస్ఆర్ ట్రస్టు చేయూత



**ప్రజాపక్షం/ ఖమ్మం రూరల్ :** ఆపదలో ఉన్న వారికి, మృతుల కుటుంబాలకు పిఎస్ఆర్ ట్రస్టు ఆర్థిక చేయూతనందిస్తుందని ఆరవ వార్డు కాంగ్రెస్ అధ్యక్షులు కొర్రా మురళిమోహన్ తెలిపారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ ఆరవ వార్డులో ఇటీవల మృతిచెందిన రామా శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి రూ. 10వేల ఆర్థిక సాయం అందించారు. ఈసందర్భంగా మురళిమోహన్ మాట్లాడుతూ పిఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సారధ్యంలో ఆపదలో ఉన్న వారికి, మృతుల కుటుంబాలకు ఆర్థిక చేయూతనందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలతో పాటు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ బైరు హరినాథ్‌బాబు, దారవత్ రామ్మూర్తి, తమ్మినేని నవీన్, బానోత్ కిషోర్ నాయక్, అజ్మీర అశోక్, బానోత్ హరి, దివ్య, సురేష్, డివిజన్ కార్యదర్శి సైదులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాంటేషన్ పోడుకు వెళ్తున్న జెసిబిల అడ్డగింత



**ప్రజాపక్షం/కారేపల్లి:** ప్లాంటేషన్ పోడులో ఫారెస్టు అధికారులు పనులు ప్రారంభించారు. ప్లాంటేషన్ పోడుపై పోడుదారులు, ఫారెస్టు మధ్య వివాదం సాగుతూ ఉద్రికత్తలకు దారి తీసి కేసు పెట్టుకునే వరకు వచ్చింది. ఈ క్రమంలో ఫారెస్టు అధికారులు వివాదస్పద ప్లాంటేషన్ పోడులో మంగళవారం నుండి పనులు ప్రారంభించారు. ఖమ్మం రూరల్ ఏసీపీ పరిధిలోని పోలీస్ సిబ్బంది సిఐ తిరుపతిరెడ్డి, కారేపల్లి, కామేపల్లి ఎస్ఐల ఆధ్వర్యంలో బందోబస్తు మధ్య ఫారెస్టు అధికారులు బుధవారం కూడా పనులు చేయటానికి జేసీబీలతో ప్లాంటేషన్ పోడుకు వెళ్తుండగా పోడుదారులు అడ్డుకున్నారు. జేసీబీలను అడ్డుకోని తమకు ప్రత్యామ్నాయం చూపిన తర్వాతే ప్లాంటేషన్‌లో పనులు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు, ఫారెస్టు అధికారులు, పోడు దారులతో మాట్లాడారు. పోడుపై హక్కులు తెచ్చుకుంటే మీ జోలికి రామన్నారు. ప్లాంటేషన్ వేయాలనే లక్ష్యం కోసం ప్రత్యామ్నాయం పోడుచూపుతామని మభ్యపుచ్చి మా జీవితాలు ఆగం చేయాలని చూస్తున్నారని పోడుదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంతో మాట్లాడి పట్టాలు తేచ్చుకోవాలని తమ విధులకు ఆటంకం కల్పించవద్దని అధికారులు సూచించారు. ప్లాంటేషన్ వేయటానికి ప్రత్యామ్నాయ పోడు చూపుతామని ఫారెస్టు అధికారులే హామీ ఇచ్చారని, ఇప్పుడు ప్రభుత్వం ద్వారా హక్కు తెచ్చుకోవాలని చెప్పటం ఎంత వరకు సమంజసమన్నారు. కేసులు పెట్టి నిర్భందాలు పెట్టిన మా పోడుదక్కేవరకు పోరాటం ఆగేదిలేదని తేగేసి చెప్పారు.

**ఖమ్మంలో చర్చిద్దాం రండి : ఎఫ్‌డిఒ వెంకన్న నాయక్**

ప్లాంటేషన్ పనులకు అడ్డుచెప్పవద్దని, ప్లాంటేషన్ పోడుదారుల సమస్యలపై ఖమ్మం ఫారెస్టు కార్యాలయంలో చర్చిద్దామని ఎఫ్‌డీవో వెంకన్న నాయక్ అన్నారు. పోడుదారులతో మాట్లాడిన ఆయన జేసీబీలను వదిలివేయాలని, రెండు రోజుల తర్వాత సమస్యలపై చర్చిద్దామని చెప్పడంతో పోడుదారులు ఆందోళన విరమించారు.

## పిఆర్‌టియు సభ్యత్వ నమోదు



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** పిఆర్‌టియు రఘునాథపాలెం మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లోని ఉపాధ్యాయులను కలుసుకుని సభ్యత్వ నమోదు, జనరల్ ఫండ్ క్యాంపెయిన్ చేపట్టారు. ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాయల నర్సింహారావు లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు వెంటనే చేపట్టాలన్నారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మరింత పెరిగేలా ఉపాధ్యాయులు పని చేయాలన్నారు. సిపిఎస్ రద్దు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఎంఎల్‌సి శ్రీపాల్‌రెడ్డి కృషితో ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు విడుదలయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుర్రం కేశవరావు, తూమాటి సైదబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగం సతీష్, అజ్మీర సోమ్లానాయక్, సురేష్‌కుమార్, తిరుపతిరావు, వినోద్, సత్యం, వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వేమిశెట్టి మోహన్‌దాస్ పాల్గొన్నారు.